# India-EU Consultations on Disarmament and Non-proliferation

February 10, 2022

# నిరాయుధీకరణ మరియు వ్యాప్తి నిరోధం (నాన్-ప్రొలిఫరేషన్)పై భారత్-ఈయూ సంప్రదింపులు

ఫిబ్రవరి 10, 2022

నిరాయుధీకరణ మరియు వ్యాప్తి నిరోధం (నాన్-ప్రొలిఫరేషన్) అంశాలపై భారత్-యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య ఏడో విడత సంప్రదింపులు 2022 ఫిబ్రవరి 10న వర్చువల్ విధానంలో జరిగాయి. భారతీయ ప్రతినిధి బృందానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని నిరాయుధీకరణ మరియు అంతర్జాతీయ భద్రతా వ్యవహారాల జాయింట్ సెక్రటరీ నేతృత్వం వహించగా, ఈయూ పక్షానికి ఈయూకు చెందిన నిరాయుధీకరణ మరియు నాన్-ప్రొలిఫరేషన్‌కు సంబంధించిన ప్రత్యేక రాయబారి అలాగే విదేశీ యాక్షన్ సర్వీస్‌లోని నియుధీకరణ, నాన్-ప్రొలిఫరేషన్ మరియు ఆయుధ ఎగుమతుల నియంత్రణకు సంబంధించిన హెడ్ సారథ్యం వహించారు.

అణు, రసాయన మరియు జీవ ఆయుధాల విభాగాలకు సంబంధించిన నిరాయుధీకరణ మరియు నాన్-ప్రొలిఫరేషన్, అంతరిక్ష (అవుటర్ స్పేస్) అంశాలు, సాంప్రదాయ ఆయుధాలు మరియు వ్యూహాత్మక ఎగుమతి నియంత్రణలపై చోటుచేసుకుంటున్న పరిణామాలను ఇరు పక్షాలు చర్చించాయి. భారత్-ఈయూ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడం కోసం 2025కు రోడ్‌మ్యాప్ కింద చర్చల యంత్రాంగాల్లో భాగంగా ఈ సంప్రదింపులు జరిగాయి.

**న్యూఢిల్లీ**
**ఫిబ్రవరి 10, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.